# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 5 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 8


## ఢిల్లీలో మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎంపీ అంబిక

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్వగృహంలో అల్పాహార విందుకు హాజరు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం సమిష్టిగా ముందుకు సాగాలని నారా లోకేష్ దిశా నిర్దేశం



**అనంతపురం ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని ఆహ్వానం పలికిన అనంతరం, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్వగృహంలో నిర్వహించిన అల్పాహార విందులో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఎంపీలతో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరాన్ని నారా లోకేష్ స్పష్టంగా తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగుదామని ఈ సందర్భంగా చర్చించుకున్నట్లు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

## శశి నువ్వు సూపరమ్మో...!






ఆంధ్రలో కర్ణాటక వాహనానికి అద్దె చెల్లిస్తున్నది ఈ వాహనానికే

- ఆంధ్రాలో కర్ణాటక వెహికల్‌కు అద్దెలు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- టచ్ చేస్తే ఆ శాఖలో గుట్టుగా అవినీతి

**అనంతపురం, ఫిబ్రవరి 4 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలోని జల వనరుల శాఖ కార్యనిర్వాహక సాంకేతిక నిపుణుల వారి కార్యాలయం ఎగువ కాలువ విభాగంలో సరికొత్త అవినీతి చోటు చేసుకుంటోంది. తమను ఎవరు చూడరులే, ఏమి పట్టించుకోరులే అన్నట్లుగా ఆ శాఖ ఉన్నతాధికారి ఆ కార్యాలయంలో అవినీతి పరవళ్ళు తొక్కిస్తోంది. ఆమె ఏమి చేసినా చెల్లుబాటు అవుతుంది అన్నట్లుగా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రాలో కర్ణాటక వాహనాన్ని వినియోగిస్తూ ప్రతి నెల రూ, వేలల్లో అద్దె ప్రాతిపదికన ప్రభుత్వ సొమ్ము స్వాహా పర్వం చేస్తున్నట్లు తెలిసింది. ఇదే కాక ఆ శాఖలోని ఆ కార్యాలయంలో ఎవరు ఊహించని రీతిలో ఆమె అవినీతికి పాల్పడుతున్నట్లు సమాచారం. ఇక వాహనం విషయానికి వస్తే ఆ కారు నెంబర్ కేఏ50 ఎంసి 6002 గా కారుపై కనబడుతున్న అన్వర్ భాష పేరు మీద నెలనెలా అద్దె ప్రాతిపదికన


మిగతా 2లో





జల వనరుల శాఖ కార్యాలయం ఫైల్ ఫోటో



## ఇంటి పన్ను వసూళ్లలో అలసత్వం




- నిర్లక్ష్యంపై నేడు సమీక్ష
- హాజరు కానున్న పంచాయతీ రాజ్ కమీషనర్
- వసూళ్లలో కొంత మంది కార్యదర్శుల నిర్లక్ష్యం
- ప్రభుత్వానికి ఆదాయం పెంచడంలో చొరవ చూపని జిల్లా అధికారి

**అనంతపురం ఫిబ్రవరి 4 మనం న్యూస్ :** జిల్లాలో గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్యం పై గురు వారం జెఎటియు ఆడిటోరియంలో జరగనన్ను సమీక్షా సమావేశానికి పంచాయతీ రాజ్ కమీషనర్ హాజరు కానున్నరు. కొంత మంది పంచా యతీ కార్యదర్శులు వసూళ్లలో నిర్లక్షం వహించారని గుర్తించారు. జిల్లాలో 38 మండలాలో రూ.78.42 కోట్లు బకాయిలు వున్నాయి. తద్వారా గ్రామాలలో అధివృది చేయడానికి ఆటంకంగా నెలకొంది. మరి కొంత మంది అధికారు ఇంటి యజమా నులతోలాలూచిపడివున్నఆస్థి విలువ కంటే తక్కువ పన్నులు విదించినట్లు ఆరోపణలు వున్నాయి. వాటిపై కూడా చర్చించి చర్యలు తీసుకోనున్నారు. లక్షలాది రూపాయలు బకాయి వున్న యజమానులతో కుమ్మక్కై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వాస్తవానికి బకాయిల వసూళ్ల కోసం కోర్టులో దావా వేసి కూడా వసూళ్లు చేసే అధికారం వుంది. ఈ విధంగా


మిగతా 2లో


## గత ఐదేళ్లలో రాయలసీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేశారో చెప్పాలి

- వైఎస్‌జగన్‌ను ప్రశ్నించిన జిల్లా టిడిపి అధ్యక్షులు పూల నాగరాజు
- సీమకు జగన్ చేసినంత ద్రోహం మరెవ్వరూ చేయలేదు
- జిల్లా టిడిపి నాయకులతో కలిసి ఎం.పి.ఆర్ డ్యాంను పరిశీలించిన పూల నాగరాజు



**అనంతపురం. ఫిబ్రవరి 04 మనంన్యూస్ ప్రతినిధి :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేసారంటూ దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు గత ఐదేళ్లలో ఏం చేశారో సమాధానం చెప్పాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ప్రశ్నించారు. జోన్-5 కోఆర్డినేటర్ కోవెలమూడి నాని, సింగన మల, అనంతపురం ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్, టి.డి.పి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడగు కేశవ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలంనరసానాయుడు,తదితరటిడిపి నాయ కులతో కలిసి పూల నాగరాజు బుధవారం గార్లదిన్నె మండలంలోనిఎంపీఆర్ డ్యామ్ ను పరిశీలించారు. ప్రస్తుతం ఆ డ్యామ్‌లో నీటి నిల్వ ఎంత ఉంది... ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతోందన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాయలసీమ ప్రాంతానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధికంగా నీరు అందుతోందన్నారు. ఎక్కడా సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తున్నార న్నారు. ముఖ్యంగా హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి ఇప్పటికే 40 టీఎంసీలకు పైగా నీటిని తీసుకొచ్చారన్నారు. ఇంకా నీరు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా ప్రాజెక్టుకు వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమలో ప్రస్తుతం ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు, జలాశయాలలో నీరు సంవృద్ధిగా ఉందన్నారు. ఇది నినాదాలకు, నిశ్శబ్దానికి మధ్య జరుగుతున్న పోరాటం కాదని, ప్రత్యక్షంగాకనిపిస్తున్న నీరు, పనిచేస్తున్న కాలువలు, సాగులో ఉన్న పొలాలకు, రాజకీయంగా సృష్టించబడిన ఆందోళనకు మధ్య ఉన్న వ్యత్యాసం ఉందని పూల నాగరాజు వ్యాఖ్యానించారు.

# భూదిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోందికి అనూహ్య స్పందన



■ మట్టి నమూనా సేకరణ పట్ల అవగాహన సదస్సు ■ ఏఓ వీరనరేష్

**మడకశిర, ఫిబ్రవరి 04,మనంన్యూస్ :** జమ్ములబండ పంచాయతీ, భూదిపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమానికి రైతుల నుంచి అనూహ్య స్పందన లభించిందని గుడిబండ మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవ కేంద్రం సిబ్బందికి మట్టి నమూనా సేకరణ పట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా రబీలో సాగుచేసిన వేరుశనగ పంటను సందర్శించడం జరిగిందన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి, ఎరువుల వాడకం గురించి, ఏపీ ఎయిమ్స్ ఆప్ గురించి పాడి పంటలు సబ్స్క్రిప్షన్ గురించి మరియు ఈ పంట నమోదు యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు వివరంగా తెలియజేయడం జరిగిందన్నారు. మండలంలో ఇంకా 1500 రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి ఉందిన్నారు. ఫార్మా రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే పిఎం కిసాన్ 22వ విడత డబ్బులు రైతుల ఖాతాలో జమ అవ్వడం జరుగు తుందన్నారు. కాబట్టి రిజిస్ట్రేషన్ పెండింగ్లో ఉన్న రైతుల వివరాలన్నీ కూడా ఆయా రైతుసేవ కేంద్రం అధికారి దగ్గర ఉన్నాయన్నారు. కావున రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రైతులందరూ కూడా 1బి, ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ మొబైల్ ను రైతు సేవ కేంద్రం అధికారి దగ్గరికి తీసుకెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడిని నమోదు చేసుకోవా లన్నారు. రైతులు యూరియా వాడకమును తగ్గించి ప్రకృతి వ్యవసాయం పైపు దృష్టి ఉంచాలని, అదేవిధంగా నానోయూరియానుకూడావాడాలని పలు సూచన లు,సలహాలుఇవ్వడం జరిగిందని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏ ఈ ఓ మంజుల, ఏపీసీన్ఫ్ డిఏ రమేష్, క్లస్టర్ ఇంచార్జిలు రఘు, హను మంతరాయప్ప, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రసూన, శివ, ప్రకాశ్, నాగేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# వైసిపి వారు చేసిన పాపం మాసిపోనిది



■ పాలు లేవు.. వెన్నలేదు.. అయినా 60 లక్షల కిలోల నెయ్యిని సృష్టించారు
■ నెయ్యిలో జంతు కొవ్వుతో తయారైన రసాయనాలున్నాయని సిట్ స్పష్టం చేసింది
■ అయినప్పటికీ బుకాయిస్తున్న వైసిపి నేతలు

**అనంతపురం ఫిబ్రవరి 04 మనంన్యూస్ ప్రతినిధి :** వైసిపి వారు చేసిన పాపం మాసిపోనిదని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడా ఛైర్మెన్ టి. సి. వరుణ్ అన్నారు. బుధవారం నగరంలోని జనసేన పార్టీకార్యాలయంలోజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలు లేవు, వెన్న లేదు అయినా 60 లక్షల కిలోల నెయ్యిని సృష్టించా రన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు తయారీకి జంతువుల కొవ్వు కలసిన కల్తీ నెయ్యిని వినియోగించినట్లు సిట్ దర్యాప్తు సంస్థ స్పష్టంగా తెలియజేసిందన్నారు. అయినప్పటికీ వైసిపి వారు చేసిన తప్పును తెలుసు కోకుండా బుకాయిస్తున్నా రన్నారు.భక్తుల మనోభావాలు దెబ్బతీసిన జే బ్యాచ్ మూల్యం చెల్లించుకోక తప్పదని టిసి. వరుణ్ హెచ్చరిం చారు. ఇప్పటికైనా వైసిపి నేతలు తప్పు ఒప్పుకొనిశ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకోవాల న్నారు. చేసిన తప్పిదాలకు మన్నించమని 2024 సెప్టెంబర్,అక్టోబర్మాసాల్లోవైసిపి వారు ప్రాయ శ్చిత్త దీక్ష చేశారన్నారు.అవన్నీ మరిచి సీఎం, డిప్యూటీసీఎం లను విమర్శిస్తున్నారన్నారు. జనసేన పార్టీ నగర శాఖ అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్యలు మాట్లా డుతూ వైసిపి శ్రేణులకు దేవుడంటే భక్తి, భయం లేదని, ధర్మంపై విశ్వాసం లేదన్నారు. వైసిపి వారు పాపాలు చేసారు కాబట్టి కల్తీ సహజమేనని వ్యాఖ్యానిస్తున్నారన్నారువైసీపీ వారికి చట్టం, ధర్మం అంటే భయం లేదన్నారు. కనీస గౌరవం, బాధ్యతలు కూడా లేవన్నారు.వాస్తవాలు బయటకు వస్తాయన్న భయంతోనే వైసీపీ నేతలు భుజాలు తడుముకుంటూ గోలగోల చేస్తున్నారన్నారు.




# ఏపీ సూపర్ కప్ 2026 గెలుచుకున్న సిటాడెల్ గోదావరి లెజెండ్స్

**అనంతపురం ఫిబ్రవరి 04 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో బుధవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ఏపీ సూపర్ కప్ ఫుట్‌బాల్ 2026ను సొంతం చేసుకుంది. అదనపు సమయం తర్వాత జరిగిన పెనాల్టీ షూటౌట్‌లో కోరమండల్ ఎఫ్‌సీపై 30 గోల్స్‌తో విజయం సాధించి టైటిల్‌ను కైవసంచేసుకుంది.ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఇరు జట్లు సమానంగా పోటీపడ్డాయి. నిర్దేశిత సమయంలోనూ, అదనపు సమయంలోనూ గోల్స్ నమోదు కాలేదు. దృఢమైన రక్షణాత్మక ఆటతో ఇరు జట్ల డిఫెండర్లు ప్రత్య ర్థులకు స్పష్టమైన గోల్ అవకాశాలను ఇవ్వకుండా అడ్డుకున్నారు. దీంతో విజేతను నిర్ణయించేందుకు మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు చేరింది.పెనాల్టీ షూటౌట్‌లో సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ఆటగాళ్లు అప్రమత్తంగా ఆడి మూడు పెనాల్టీలను గోల్స్‌గా మార్చారు. రాజా దేబ్‌నాథ్, విగ్నేష్ వెల్ మురుగన్, రమేశోర్ మీతే గోల్స్ సాధించారు. గోల్‌కీపర్ సచిన్ ఝా రెండు కీలక పెనాల్టీలను అడ్డుకొని జట్టు విజయంలో హీరోగా నిలిచాడు. ఈ విజయం ద్వారా సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ప్రతిష్మాత్మక ఏపీ సూపర్ కప్‌ను గెలుచు కోవడంతో పాటు రూ.10 లక్షల ప్రైజ్ మనీని కూడా అందుకుంది. భారీ ప్రైజ్ మనీతో పాటు నాణ్యమైన పోటీ కారణంగా ఏపీ సూపర్ కప్ దేశంలోని ప్రముఖ ఫుట్‌బాల్ టోర్నమెంట్లలో ఒకటిగా గుర్తింపు పొందింది.ఈ టోర్నమెంట్‌లో కోరమండల్, కొల్లేరు, పెన్నా, గోదావరి,విశాఖ, వంశధార,నల్లమల,తుంగభద్ర జట్లు పాల్గొన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించిన ఈ ఎనిమిది జట్ల మధ్య రౌండ్ రాబిన్ పద్ధతిలోమ్యాచ్‌లు నిర్వహించి, అనంతరం నాకౌట్ దశలద్వారావిజేతనునిర్ణయించారు.ఇది రాష్ట్రస్థాయి ప్రతిభకు మంచి వేదికగా నిలిచింది. ఈ విజయం సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ స్టార్ ఆటగాడు, సహ యజమాని పృథ్వికి వ్యక్తిగతంగా కూడా ఒక కీలకమైలురాయిగామారింది.క్లబ్‌ను క్లిష్ట పరిస్థితు ల్లో బాధ్యతలు చేపట్టిన ఆయన, సరైన ప్రాక్టీస్ మైదానాలు లేకపోవడం, స్పాన్సర్ల కొరత వంటి సమస్యలను ఎదుర్కొన్నారు. స్వంత పొదుపు ధనం వెచ్చించి, అప్పులు తీసుకుంటూ క్లబ్‌ను ముందుకు నడిపించినఆయన కృషి ఈ విజ యంతో ఫలిం చింది.ఏపీసూపర్‌కప్ విజయం సిటాడెల్ గోదావరి లెజెండ్స్ఎఫ్‌సీపట్టుదల,జట్టుసమిష్టిశ్రమ, సంక ల్పానికి నిదర్శనంగా నిలుస్తూ, మైదానం వెలుపల కూడా స్ఫూర్తినిచ్చే విజయగాథగా నిలిచింది.




# ప్రభుత్వ ఉద్యోగస్తులకు వ్యాయామం ఎంతో అవసరం

– తహసీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో అవగాహన



**అగళి, ఫిబ్రవరి 04,మనంన్యూస్:** ప్రభుత్వ ఉద్యోగస్తులకు వ్యాయామం ఎంతో అవసరమని హైదరాబాద్ నిజాం వైద్య సంస్థ డాక్టర్లు వెంకటరమణ, మహేష్ లు తెలిపారు. అగళి తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం మండలం లోని ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఉద్యోగస్తులు ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంవల్ల మానసిక వత్తిడి నుంచి బయట పడవచ్చున్నారు. ఆరోగ్యశీ జాగ్రత్తలు పట్ల అధికారులు, సిబ్బందికి హెల్త్ టిప్స్ గురించి డాక్టర్లు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ స్వామి, రెవెన్యూ సిబ్బంది,మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శశి నువ్వు సూపరమ్మో!

డబ్బులు డ్రా. చేస్తున్నట్లు సమాచారం. ఈ తతంగం ఆమె ఇక్కడికి వచ్చినప్పుడు నుండి జరుగుతున్న ఏ ఒక్కరు పట్టించుకోకపోవడంతో వేలు కాస్త రూ, లక్షలు గా స్వాహా చేసే అంత స్థాయికి పోయిందని తెలిసింది. ఈమె ఈ ఒక్క అనంతపురంలోనే కాకుండా ఎక్కడికి మారినా తన విధి నిర్వహణలో ఇలాంటి పొరపాట్లు ఎన్నో చేసిందని తెలిసింది. ఈ కథనం వెంట అందుకు సంబంధించిన ఆధారాలను జత పరచడం జరుగుతుంది. ఇప్పటికైనా ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి ఆంధ్రలో ఆంధ్ర వాహనాలనే అధికారులకు ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నారు.

# ఇంటి పన్ను వసూళ్లలో అలసత్వం

నిర్లక్ష్యం చేసే వారి చర్యలు తీసుకునే అవకాశం వుంది. జిల్లాలో యల్లనూరు మండలంలో దాదాపు 74 శాతం వసూళ్లు చేసి అగ్రస్థానంలో వున్నారు. కంబదూరు మండలలో కేవలం 19 శాతం వసూళ్లు చేసి చివరి స్థానంలో వున్నారు. చాలా మంది పంచాయతీ కార్యదర్శులు జేబులు నింపుకోవడం పైన పెట్టిన శ్రద్ధ, ప్రభుత్వ ఆదాయం పెంచడంలో చూపించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంలో జిల్లా పంచాయతీ అధికారి సైతం పూర్తి అలసత్వం వహిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

# సియం అధ్యక్షతన సహకార సంఘాల సమావేశం

సమావేశానికి తరలివెళ్లిన నీటి సంఘాల నాయకులు

**కదిరి, ఫిబ్రవరి 04 (మనంన్యూస్):** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు సమావేశానికి పెద్ద ఎత్తున అమరావతికి బయలుదేరి వెళ్లిన సాగునీటి సంఘాల నాయకులుఅమరావతిలో రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు సమావేశం నేడు గురువారం అమరావతి హైకోర్టు దగ్గర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి అధ్య క్షతన జరిగే "రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ - భద్రత - భవిష్యత్తు" సమావేశ కార్యక్రమంలో పాల్గొనడానికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అధ్వర్యంలో నియోజకవర్గం నుంచి బస్సులలో పెద్దఎత్తున బయల్దేరిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు టీడీపి నాయకులు.



# పుట్టపర్తి చిక్‌బళ్లాపూర్ కొత్త రైల్వే లైన్‌కు రు.713.33 కోట్లు



- 8 ప్రాంతాలలో రైల్వే స్టేషన్ల నిర్మాణాలు

**అనంతపురం ఫిబ్రవరి 04 మనంన్యూస్ ప్రతినిధి :**
పుట్టపర్తి ప్రశాంతి నిలయం నుండి కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్లాపూర్ వరకు నూతన రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వే శాఖ రు.713.33 కోట్ల నిధులు మంజూరు చేసింది. బెంగళూరు నుండి చిక్‌బళ్లాపూర్, చింతామణి మార్గం ఇప్పటికే ఉన్న నేపథ్యంలో,చిక్‌బళ్లాపూర్ నుంచి నేరుగా పుట్టపర్తికి రైల్వే లైన్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఈ రైల్వే లైన్ నిర్మాణం జరిగితే ప్రయాణికులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గి, రవాణా సౌకర్యం మరింత పెరుగుతుంది. పుట్టపర్తి నుండి బాగేపల్లి మీదుగా చికబళ్ళాపూర్ కు రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే ఈ రూటులోని అనేక ప్రాంతాల ప్రజలకు రైలు సౌకర్యం కలుగుతుంది. ఇందుకు మార్గమధ్యంలోని కొత్తపల్లి,పెడబల్లి గోరంట్ల, చిలమత్తూర్ (కర్ణాటక) బాగేపల్లి,వర్ల కొండ,దిబ్బూరులలో రైల్వే స్టేషన్లను నిర్మించాల్సి ఉంటుంది. వీటి నిర్మాణానికి కూడా రైల్వే శాఖ ఆమోదించింది. ఈ కొత్త రైల్వే మార్గం ద్వారా పుట్టపర్తి ప్రాంతం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందే అవకాశముంది. ప్రశాంతి నిలయానికి దేశం నలుమూలల నుంచి భక్తులు నేరుగా రైల్వే ద్వారా చేరుకునే వీలు కలుగుతుంది. భవిష్యత్తులో అనేక ఎక్స్‌ప్రెస్‌లు, ప్యాసింజర్ రైళ్లు పుట్టపర్తి మీదుగా ప్రయాణించే అవకాశాలు ఉన్నాయి. ఈ మార్గాన్ని సింగిల్ లైన్ కాకుండా డబుల్ లైన్‌గా నిర్మిస్తే, రవాణా సౌకర్యాలు మరింత మెరుగ పుతాయని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇది జిల్లా ఆర్థిక వృద్ధికి, పర్యాటక అభివృద్ధికి, భక్తుల సౌక ర్యానికి మైలురాయిగా నిలవనుంది.

# సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ఆత్మకూరు ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరులో బుధవారం మండలపరిషత్ కార్యాలయంలోఉత్తమ ఎంపీడీవో అధికారిగా అవార్డు పొందిన లక్ష్మనరసింహస్వామి కి పి యాలేరు సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు సొసైటీ చైర్మన్ గడిపూటి కృష్ణమోహన్ చౌదరి శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో హనుమంత రెడ్డి సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల శాఖ రాష్ట్ర డైరెక్టర్ వెంకటనారాయణ డిప్యూటీ ఎంపీడీవో శాదిక్ భాషా తదితరులు పాల్గొన్నారు

# 6 నుండి పిటీసిలో జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్



**అనంతపురం.ఫిబ్రవరి 04 మనం న్యూస్ ప్రతినిధి :**
జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్ ను స్థానిక పి.టి.సిలో ఈ నెల 6వ తేదీ నుండి మూడు రోజుల పాటు నిర్వహించ నున్నట్లు ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఇలియాస్ బాష తెలిపారు. ప్రతిఏడాది నిర్వహించే ఈ స్పోర్ట్స్ మీట్ ను జిల్లాలో ఘనంగా నిర్వహించాలన్న సంకల్ప ంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహిం చారు. స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతంగా నిర్వహిం చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఆసక్తి గల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొనా లన్నారు. చురుకుగా పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం కలుగు తుందన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయం అందుబాటులో ఉంటా యన్నారు.స్పోర్ట్స్ మీట్ కు క్రీడా మైదానాల సిద్ధత, పోటీల నిర్వహణకు కమిటీల ఏర్పాటు, సమయపాలన వంటి విషయాలపై అడిషనల్ ఎస్.పి ఇలియాస్ బాష సంబంధిత పోలీస్ అధికారులకు బాధ్యతలు కేటాయించారు. స్పోర్ట్స్ మీట్‌ను క్రమబద్ధంగా, ఉత్సాహ భరితంగా నిర్వ హించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అదమరిస్తే...ప్రమాదమే...!

- పాచి పట్టిన వంతెన...ప్రమాదాల బారిన జనం



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 4 మనంన్యూస్:** ధర్మవరం పట్టణం నుంచి బత్తలపల్లి మండలం సంగమేశ్వర ఆలయ సమీపానమున్న వంతెన వద్ద అదమరిచి.. డ్రైవింగ్ చేస్తే అంతే సంగతులు. పాచి పట్టిన వంతెన పై ద్విచక్ర వాహన చోదకులు జారిపడి కాళ్లు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సిమెంటు రస్తా కావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ దారిలో ధర్మవరం నుంచి బత్తలపల్లి మండలం, ముదిగుబ్బ మండలానికి రోజువారీగా వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు ప్రయాణం కొనసాగిస్తున్నారు. నిత్యం వంతెనపై నీటి ప్రవాహం ఉండడం వల్ల వంతెన పాచిపట్టి ప్రమాదాలు జరు గుతున్నాయి. వంతెన నిర్మాణం పనులు కాస్త పైకి నిర్మాణం చేస్తే ప్రమాదాలు తప్పుతాయని వాహన చోదకులు వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశం నుంచి తక్కువ దూరం ఉండడంతో ఈ దారి వెంబడి ద్విచక్ర వాహన చోదకులు ప్రయాణం కొనసాగిస్తున్నారు. పాలకులు దృష్టి కేంద్రీకరించి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

# పట్టాల పంపిణీ విజయవంతం చేయండి

లబ్ధిదారులు, ప్రజలకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి



**రాయదుర్గం ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** నారా చంద్రబాబునాయుడు నాయ కత్వంలోకూటమిప్రభుత్వంఅధికారంలోకివచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అందులో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో దాదాపు 3,000 మందికి పైగా ఇళ్ల స్థలాల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్ లో ఉన్న మార్కెట్ యార్డులో ఈనెల 5వ తేదీన (గురువారం) ఈ కార్యక్రమం నిర్వహించబోతునామన్నారు. అధికారులు, లబ్దిదారులు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నేతలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతంచేయాలనిఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు టంకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ పాడి రైతుల సాధికారతే లక్ష పతి దీదీ..



**ఓడి చెరువు, జనవరి 04, మనంన్యూస్:** మహిళ పాడి రైతుల సాధికారత కోసమే లక్ష పతి దీదీ అని బుధవారం ఏరియా మేనేజర్ సాంబశివా రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్ లో మహిళా పాడి రైతుల సమ్మేళనం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జై కా సంస్థ సహకారంతో శ్రీజ కంపెనీ మహిళా పాడి రైతులకు ఎంతో ఆర్థిక తోడ్పాటును అందిస్తూ మహిళా లో ఆర్థిక స్వావలం మన సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పాడిరంగముతో ముడిపడి ఉన్నందున పాడి పరిశ్రమ ద్వారా కుటుంబ పోషణ సులభతరం అవుతుందని ఆర్థిక అసమానతలు తొలగిపోవడానికి పాడి పరిశ్రమ ఊతమిస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళలు పాడి రంగంలో రాణిస్తూ భవిష్యత్తులో మరింత వెలుగొందేలా శ్రీజ డైరీలో పాలు పోసే ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్నదే తమ అభిమానం అని వారు తెలిపారు. అనంతరం సమ్మేళనంలో పాల్గొన్న లక్ష పత్తి దీదీలకు ఎగ్జిక్యూటివ్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఐబి ఎగ్జిక్యూటివ్ సహదేవరెడ్డి సూపర్వైజర్ హరీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేస్తున్న తామర పుష్పం...

తామర భారతదేశ జాతీయ పుష్పం..

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లిమండలం శ్రీసంగమేశ్వరదేవాలయం వెనకవైపు ప్రవ హిస్తున్న నీటిలో వికసించిన తామర పుష్పాలు కనువిందు చేస్తున్నాయి. ఆ దారిన వెళ్లె వాహన చోదకులు వాహనాలు ఆపి చరవాణిలో చిత్రీకరిస్తున్నారు. తామర పువ్వులప్రత్యేకతలు...పవిత్రతకుప్రతీక:మురికినీటిలోపెరిగినా,తామర ఎప్పు డూశుభ్రంగాఉంటుంది. అందుకే పవిత్రత, ఆత్మశుద్ధికి చిహ్నం. అద్భుతమైన ఆకృతి:అందమైన రేకులు,మృదువైన రంగులు (తెలుపు, గులాబీ) మనసును ఆకర్షిస్తాయి.ఆధ్యాత్మిక ప్రాముఖ్యత: హిందూ, బౌద్ధ ధర్మాలలో తామరకు విశేషస్థానంఉంది.లక్ష్మీ,సరస్వతి దేవతలతో తామర అనుబంధం ఉంది.నీటిని తట్టుకునే లక్షణం: తామర ఆకులపై నీటి చుక్కలు నిలవవుఇది ప్రకృతిలో అరుదైనలక్షణం.ఆరోగ్య ప్రయోజనాలు:తామరవిత్తనాలు,వేర్లు, పువ్వులుఔషధ గుణాలుకలిగిఉంటాయి.జాతీయ పుష్పం:తామరభారతదేశ జాతీయ పుష్పం. దీర్ఘాయువు: తామర విత్తనాలు ఎన్నో ఏళ్ల పాటు జీవశక్తి కలిగి ఉంటాయి.



# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**గాండ్లపెంట ఫిబ్రవరి 5 (మనంన్యూస్) :**
ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భమున క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాండ్లపెంట నందుగల గొల్లపల్లి నందు బుధవారం డాక్టర్ మహేశ్వర మారుతి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించుచు క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా నివారణ సులభతరం అవుతుందని తెలిపి క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యమని తెలిపి మంచి అలవాట్లు, ఆరోగ్య కరమైన ఆహారంతో క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చునని, క్రమం తప్పని వైద్య పరీక్షలు, ధూమపానం మరియు మత్తు పానీయాలకు దూరముగా ఉండి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిస



రాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని , 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ ఇంటి వద్దనే వైద్య ఆరోగ్య సిబ్బంది వచ్చి పరీక్షలు చేస్తారు ఈ అవకాశాన్ని ప్రజలు అందరు వినియో గించుకోవాలని మరియు డ్రై డే ఫ్రైడే పాటించి దోమల బారిన పడకుండ జ్వరాలు రాకుండ జాగ్రత్తలు పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు ఈ కార్యక్రమము లో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్ ఉపేంద్ర రెడ్డి ,విజయ కుమారి, ఎం ఎల్ పి హెచ్ రశ్మి, ఆరోగ్య కార్యాకర్త రెడ్డి కుమారి శ్రీనివాస రెడ్డి, ఆశా కార్యకర్తలు రమాదేవి, నాగముని రమణమ్మ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం



**అనంతపురం, జనవరి 04**
**మనంన్యూస్ ప్రతినిధి :**
క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. ఈ. బి. దేవి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్థానిక వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి తెలుగుతల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి పాల్గొని ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్. ఈ.బి.దేవి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణకు స్క్రీనింగ్ ఎంతో ముఖ్యమన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ప్రమాదకారక కారణా లు, ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పొగాకు, మద్యం వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. అలాగే క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ముఖ్యంగా 30 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అంద ుబాటులో ఉన్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. మహిళల్లో సర్వైకల్ బ్రెస్ట్ క్యాన్సర్, పురుషులలో ఓరల్ క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా డా.విష్ణుమూర్తి

### డిఎంఅండ్‌హెచ్‌ఓ డాఈబి.దేవి

మాట్లాడుతూ ఎన్.సి.డి కార్యక్రమాల ద్వారా జిల్లాలో క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగాముందుకువచ్చిపరీక్షలు చేయించు కోవాలని పిలుపు నిచ్చారు. ఆరోగ్యంపై అవగాహనతో పాటు జీవనశైలిలో మార్పులు కూడా క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.శశిభూషణ్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డిపిఎంఓ శ్రీనివాసులు రెడ్డి, పరిపాలన అధికారి గిరిజ మనోహర్, డెమో నాగరాజులు, ఎస్.ఓ. మహమ్మద్ రఫీ, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, ఫ్లోరోసిస్ విభాగంఆంజనేయులు, జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి.శ్రీరాములు, ఆర్బిఎస్కే మేనేజర్ రజిత, ప్రేమ్, కిషోర్, మౌనిక, శశికళ, కార్యాలయ సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మాణానికి నోచుకోని మరుగుదొడ్లు

- నిధుల కొరతతో అర్థాంతరంగా ఆపేశారు
- ఇబ్బందుల్లో సచివాలయం అధికారులు



**రాప్తాడు,ఫిబ్రవరి 4,మనంన్యూస్ :** రాప్తాడు మండలం మరూరు గ్రామంలో అధికారులుసచివాలయం, రైతు సేవా కేంద్రం, సహకార సంఘం కార్యాల యం నిర్మించారు. కార్యాలయాలకు మరుగుదొడ్లు నిర్మించలేదు. స్థానిక రైతు సేవా కేంద్రం సమీపాన ఐదేళ్ల కిందట అధికారులు నిర్మాణ పనులను ప్రారంభించారు. అసంపూర్తిగా మరుగుదొడ్లు, నీరు నిల్వ కోసం సంపు నిర్మించారు. నిర్మాణపనులనుఅర్ధాంతరంగాఆపేశారు. ప్రస్తుతం స్థానికంగా మరుగుదొడ్లు సౌకర్యంలేకపోవడంతో సచివాలయం, రైతు సేవ కేంద్రం, సహకార సంఘంకార్యాలయంఅధికారులు,కార్యాలయాలకువచ్చేస్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులుస్పందించిఅర్ధాంతరంగాఆగిపోయిన మరుగు దొడ్లనుపూర్తిచేయించిఅందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



# కుటుంబ వివరాలను నమోదు చేయించాలి

- ఎంపీడీవో లక్ష్మి నరసింహ స్వామి



**ఆత్మకూరు ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** గ్రామంలోని కుటుంబ వివరాలను తప్పక నమోదు చేయించాలని ఎంపీడీవో లక్ష్మి నరసింహ స్వామి పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో కుటుంబ వివరాలు నమోదు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ఎంపీడీవో హాజరై మాట్లాడారు ప్రభుత్వం తీసుకున్న అక్షరాంధ్ర కార్యక్రమం నందు అభ్యసకులను వాలంటీర్లను త్వరగా రిజిస్ట్రేషన్ చేయించాలని అంతేకాకుండా కుటుంబ పరంగా జరుగుతున్న అన్ని వివరాలను నమోదు చేయాలన్నారు యునైటెడ్ ఫ్యామిలీ సర్వే బయోమెట్రిక్ ఈ కేవైసీ సర్వేలను జరుపుటకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మావతి డిప్యూటీ ఎంపీడీవో శాదిక్ సీసీలో వెల్ఫేర్ అసిస్టెంట్ లో ఆనిమేటర్లు వివో లీడర్ లో తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ఇన్వెర్టర్ అందజేత...

ధర్మవరం ఫిబ్రవరి 04 మనంన్యూస్ : ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కంప్యూటర్ విభాగం కోసం ఇన్వెర్టర్ ను పట్టు చేనేత రంగానికి చెందిన చేనేత ప్రముఖులు కోటం పార్థసారధి రు. 25 వేల విలువగల ఇన్వెర్టర్ ను విరాళంగా అందజేశారు. బుధవారం కోటం పార్థసారధి కళాశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ ఎమ్. వనితావాణికి ఇన్వెర్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వనిత వాణి మాట్లాడుతూ ఈ ఇన్వెర్టర్ వలన కళాశాల కంప్యూటర్ విభాగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. దాత కోటం పార్థసారధికి కళాశాల తరుపున ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బండి వేణుగోపాల్,కళాశాల లెక్చరర్లు శాంతి, వనిత, చంద్రకళ, అరుణ, మునుస్వామి నాయుడు, రామాంజన రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# గుడిబండలో ఎఫ్‌పిఓ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం




**గుడిబండ ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** డిఆర్‌డిఏ వెలుగు వారి సమావేశం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం సంబంధిత అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల సభ్యుల విజయాలపై 32 మండలాల ఎఫ్‌పి ఓసి సిలు ఎల్ హెచ్ సిబ్బందికి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఎఫ్‌పిఓ ల ఆదాయ వనరులపై విజయాల గురించి తెలుసుకొని వాటిపై సమీక్షించడం జరిగింది. ఎఫ్‌పిఓలఆదాయంజీవనోపాదులకార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. ఒక కుటుంబం ఐదు కార్యక్రమాలు అంతకుమించి ఆదాయ అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకోవచ్చని సమీక్ష సమావేశంలో సంబంధిత అధికారులు సూచించారు. గురువారం ఉదయం అమరాపురం మండలం హేమావతి గ్రామంలో ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం హెంజేరు సిద్దేశ్వర స్వామిని ఎఫ్ఈఓలుసందర్శిస్తారు. తదనంతరంగుడిబండ,కరికరగ్రామ పంచాయతీలలో చేపల పెంపకం వనరులను పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో పిడి నరసయ్య డిపిఎం ఎల్ హెచ్ రామ్మోహన్, ఎల్‌హెచ్ఏ ఎం రమణ, ఏపిఎం సురేష్ ,ఎఫ్ పిఓసిసి దేవరాజు ఎఫ్‌పిఓలు మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

# విద్యార్థులు రోడ్డు నియమాలు పాటించాలి




**రాప్తాడు,ఫిబ్రవరి 4, మనంన్యూస్:** రాప్తాడు జాతీయ రహదారుల్లో రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు నియమాలు, పాటించి పాఠశాలలకు విద్యార్థులను పంపించాలని పోలీసు అధికారి ఆనంద్ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. బుధవారం స్థానిక సెయింట్ థామస్ జోసఫ్ ఫౌండేషన్ పాఠశాలలోవిద్యార్థులతల్లిదండ్రులకు రోడ్డు నియమాలు పై అవగాహన కల్పించారు. రాప్తాడుజాతీయరహదారుల్లో వందలాది వాహనాలు వస్తున్నాయి. విద్యార్థులు తల్లిదండ్రులు రెట్టింపు జాగ్రత్తలుపాటిస్తేనేప్రమాదాలు జరగవన్నారు. కార్యక్రమంలోఉపాధ్యాయులుమమత,అశోక్, కుమార్, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# స్వల్ప కాలిక రుణాల పంపిణీ

### సొసైటీ చైర్మన్ కృష్ణ మోహన్ చౌదరి

**ఆత్మకూరు ఫిబ్రవరి 4 మనం న్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరులోని పి యాలేరు సొసైటీలో బుధవారం స్వల్పకాలిక రుణాలు మంజూరు చేసినట్లు సొసైటీ చైర్మన్ గడిపూటి కృష్ణమోహన్ చౌదరి తెలిపారు ఆత్మకూరు ఒడ్డుపల్లి బి ఆలేరు గ్రామానికి చెందిన రైతులకు దాదాపుగా 6,28,000 రూపాయలు చెక్కులుపంపిణీచేసినట్లుతెలిపారు అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ పంపిణీ చేశారు కార్యక్రమంలో సిఈఓ హనుమంత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు



# నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### చిత్రావతి వద్ద పంప్ హౌస్‌ను పరిశీలించిన కమిషనర్



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 4 మనంన్యూస్:**
వేసవికాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య ఆదేశించారు. బుధవారం తాడిమరి మండలం చిత్రావత పంప్ హౌస్ ను ఇంజనీరింగ్ సాయి కృష్ణ, డి.ఈ వీరేష్ తో కలిసి కమిషనర్ పరిశీలించారు. విద్యుత్ మోటార్ల, పైపులు నాణ్యతను తెలుసుకున్నారు. రోజువారీగా పట్టణ ప్రజలకు నీటి అవసరం ఎంత ఉంది..? ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి విధానాన్ని ఈ,ఈ తో అడిగి తెలుసుకున్నారు. చిత్రావతి నుంచి పంపింగ్ చేసిన అనంతరం తంబాపురం పంప్ హౌస్ చేరుతాయి. అక్కడ నుంచి తిక్క స్వామి నగర వద్ద ఉన్న పంపింగ్ శుద్ధ కేంద్రానికి సరఫరా చేసి శుద్ధి చేసిన అనంతరం పట్టణంలోనే 14 తాగునీటి ట్యాంకులకు విడతల వారీగా సరఫరా చేస్తామని కమిషనర్ కు వివరించారు. వేసవికాలంలో నీటి సమస్య తలెత్తుకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. తాగునీటి పైపులు లీకేజీ లేకుండా మరమ్మత్తులు ఎప్పటికప్పుడు చేయాలని అధికారులకు సూచించారు.



# విద్యార్థులు వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్

**ధర్మవరం.ఫిబ్రవరి 04 మనం న్యూస్ :** విద్యార్థి దశనుండే వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం మండల వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వినియోగదారుల హక్కులు రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ హాజరై ప్రసంగించారు. అనునిత్యం వినియోగదారులు కల్తీల వల్ల మోసపోతున్నారన్నారు. కనుక విద్యార్థులు వినియోగదారుల చట్టాల గురించి అవగాహన చేసుకోవాలన్నారు. కల్తీ రహిత సమాజాన్ని నిర్మించేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినియోగదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అన్నదాత రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కన్స్యూమర్ క్లబ్ లు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాటిని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ధర్మవరం వినియోగదారుల సంఘం కార్యదర్శి చిన్నప్ప మాట్లాడుతూ ధర్మవరంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకువినియోగదారుల హక్కులు బాధ్యతలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. గెలుపొందిన వారికి బహు మతులు ప్రధానంచేశామన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్న వారికి మెమొంటోలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు ఏ. రామిరెడ్డి, జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యురాలు బి. నారాయణమ్మ, ధర్మవరం శాఖ అధ్యక్షులు ఎస్. గోవిందు, గౌరవాధ్యక్షులు జి.కుల్లాయప్ప, మండల కార్యదర్శి, కోశాధికారి ఎస్.సుబహాన్, సభ్యులు పళ్లెం జనార్ధన, రవీంద్ర, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే తనిఖీ



**అనంతపురం ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయతీలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను (యుఎఫ్ ఎస్) బుధవారం సీఈవో వెంకట్ సుబ్బయ్య, డిడిఓ నాగ శివలీల తనిఖీ చేశారు. ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది అందరు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడమైనది. కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ,పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రం సిబ్బందికి మట్టి నమూనా సేకరణపైన శిక్షణ

**గుడిబండ ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** మండల పరిధిలోని జమ్ముల బండ పంచాయతీ బూదిపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రబీలో సాగుచేసిన వేరుశనగ పంటను సందర్శించడం జరిగింది. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి, ఎరువుల వాడకం గురించి, ఏపీ ఎయిమ్స్ ఆప్ గురించి పాడి పంటలు సబ్స్క్రిప్షన్ గురించి మరియు ఈ పంట నమోదు యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు వివరంగా తెలియజేయడం జరిగింది.మండలంలో ఇంకా 1500 రైతులు



ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి ఉంది. ఫార్మా రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే పిఎం కిసాన్ 22వ విడత రైతుల ఖాతాలో జమ అవ్వడం జరుగుతుంది. కాబట్టి రిజిస్ట్రేషన్ పెండింగ్లో ఉన్న రైతుల వివరాలన్నీ కూడా ఆయా రైతుసేవ కేంద్రం అధికారి దగ్గర ఉన్నాయి. కావున రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రైతులందరూ కూడా 1బి, ఆధార్ కార్డు మరియు ఆధార్ లింక్డ్ మొబైల్ ను రైతు సేవ కేంద్రం అధికారి దగ్గరికి తీసుకెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడిని నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. అదేవిధంగారైతులు యూరియా వాడకమును తగ్గించి ప్రకృతి వ్యవ సాయం పైపు దృష్టి ఉంచాలని అదేవిధంగా నానో యూరియానుకూడావాడాలనిఈకార్యక్రమంలో తెలియజేయడమైనది. ఈకార్యక్రమంలోమండల వ్యవసాయఅధికారి వీరనరేష్, ఏ ఈ ఓ మంజుల, ఏపీసీఎం ఎఫ్‌డిఏ రమేష్ , క్లస్టర్ ఇంచార్జిలు రఘు మరియు హనుమంతరాయప్ప, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రసూన, శివ, ప్రకాశ్ మరియు నాగేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# డిఎస్పి సయ్యద్ మహమ్మద్ భాషాని కలిసిన దళిత గిరిజన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ రవి రాజు



**గార్లదిన్నె ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** అనంతపురం మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి సయ్యద్ మహమ్మద్ భాషాకి దళిత గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. పోలీస్ డిపార్ట్మెంట్లో ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల యొక్క మన్ననలు పొందినాడని చైర్మన్ రవి రాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెరమెట్ల ఎల్లన్న. వెంకటాపురం చంద్ర. నగేష్. పెద్దరాజు విశ్వనాథ్. సంజీవులు. తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఎన్నడూ కూడా లేని విదంగా మామిడి పంటపూత

- తన వ్యసాయ క్షేత్రంలో మామిడి చెట్లు పరిశీలన
- మాజీ మంత్రి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరా రెడ్డి

**మడకశిర, ఫిబ్రవరి 04,మనంన్యూస్:** గతంలో ఎన్నడూ కూడాలేనివిదంగా ఈ సారి మామిడి పంట పూత కాయడం విశేషమని రాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి తెలిపారు. తన స్వగ్రామమైన నీలకంఠాపురంలోని తన వ్యవసాయ క్షేత్రంను బుధవారం సందర్శించారు. పెద్దాయన తన గ్రామంలో ఉన్న సమయంలో ఉదయం తెల్లవారుజామునే రోజు తన పంట పొలాలను పరిశీలించడంఅందరికితెల్సినవిషయంతెల్సిందే. వ్యవసాయం అంటే రఘువీరారెడ్డి అపార ప్రేమ, దీనిలో భాగంగానే తన దగ్గరకు వచ్చే రైతులకు పంటల సాగు పట్ల అయన పలు సూచనలు, సలహాలు ఇస్తూవ్యవసాయంపట్లఎప్పుడుప్రోత్సహిస్తూ ఉంటారు. నిజమైన రైతు కుటుంబం నుంచి వచ్చిన రైతు బిడ్డకు ఆ భగవంతుడు యావత్ భారత దేశమే గర్వించ దగ్గ స్థానం ప్రసాదించాలని, ప్రజలు, రైతులు ప్రార్థించి కోరుకోవడం విశేషం.



# వైసీపీ బలోపేతమే లక్ష్యం

– 3వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

**అనంతపురం, ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** వైఎఎసఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేద్దామని 3వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కాగజ్‌ఘర్ రిజ్వాన్ పిలుపునిచ్చారు. వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు, అర్బన్ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డిల సూచనల మేరకు బుధవారం నగరంలోని 1వ డివిజన్‌లో క్లస్టర్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసుల రెడ్డి , 1వ డివిజన్ ఇంచార్జి శేఖర్ బాబు ఆధ్వర్యంలో పార్టీ సచివాలయ స్థాయి కమిటీల నిర్మాణ రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రిజ్వాన్ మాట్లాడుతూ.. డివిజన్ స్థాయిలో వైసీపీ బలోపేతం కావాలంటే పార్టీ కార్యకర్తలను విస్మరించకుండా, పార్టీ కోసం పాటుపడే వారిని గుర్తించి మహిళలను, యువకులను ఉస్తాహవంతులను కమిటీలో ప్రాధాన్యం కల్పించాలన్నారు. పార్టీని బలోపేతం చేయడం ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ.. ఆయనను ముఖ్యమంత్రి మరల చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ.. పార్టీ మరింత పటిష్టం చేయాలని, ఇప్పుడు కష్టపడే ప్రతి ఒక్కరినీ పార్టీ గుర్తించి అందరికీ వైసీపీ గుర్తింపు కార్డులు ఇవ్వడేమే కాకుండా, ఇన్స్యూరెన్స్ సదుపాయం కూడా చేయడం జరుగుతుందన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కమిటీలు వీలైనంత త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. అందరూ ఆధార్‌కార్డు, ఓటర్ కార్డు, కలర్ ఫోటో, పూర్తి అడ్రస్ ఇచ్చి.. స్థానిక నాయకులకు సహకరించాలనికోరారు. కార్యక్రమంలో 1వ డివిజన్ నాయకులు ఫక్రుద్దీన్, మసూద్, రఫీ, అంజి, శ్రీనివాసులు, ఇర్షాద్, వీరన్న, మైనుద్దీన్, ఆసిఫ్, బసవరాజు, రమణ రెడ్డి, పద్మావతి, కుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు చేసేదే చెబుతారు.. చెప్పింది చేసి చూపిస్తారు..



- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ – 50 మందికి రు. 63 లక్షల చెక్కులు అందజేత
- 19 నెలల్లో 452 మందికి రూ.4.86 లక్షలు అందించాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, జనవరి 04 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసేదే చెబుతారు, చెప్పిందే చేస్తారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మొత్తం 50 మందికి 63 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు.తమకు కష్ట సమయంలో ఎమ్మెల్యే ఆదుకున్నారని చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 452 మందికి రూ. 4.86 లక్షలు అందించినట్లు చెప్పారు. ఇందులో మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారన్నారు. మరోవైపు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నారన్నారు. పించన్ల పెంపు, అన్నక్యాంటీన్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకుఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలను చెప్పిన మాట ప్రకారం అమలు చేస్తున్నామన్నారు. ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూసే విధంగా నేడు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల ప్రత్యేక చొరవతో గూగుల్ వంటి సంస్థలు కూడా ఏపీకి వచ్చాయన్నారు. ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువను కేవలం 100 రోజుల్లోనే వెడల్పు చేసి 40 టీఎంసీల మేర నీరు తీసుకు వచ్చారన్నారు. రానున్న రోజుల్లో మరికొంత నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంతో పాటు కొన్ని పరిశ్రమలు కూడా తీసుకొస్తున్నారని చెప్పారు. ఇది పేదల పక్షాన నిలబడుతున్న ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంబేద్కర్‌ల దీవెనలు అందుకున్న కొత్త ఎంపీపీ వైస్ ఎంపీపీలు



**రొళ్ల, ఫిబ్రవరి 04,మనంన్యూస్:** రొళ్ల నూతన ఎంపీపీ శ్రీమతి సుమ, వైస్ ఎంపీపీలులింగరాజు,సౌమ్యలు స్థానిక జడ్పీటీసీ బి. అనంతరాజు ఆధ్వర్యంలో వైసిపి ఇంచార్జి ఈరలక్కప్ప,తదితరులు ఎంపీటీసీ సభ్యులు కలసి రొళ్ల లోని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వారు పూల మాలలు వేసి ఘన నివాళు అర్పి ంచారు,వారిఆశీస్సులుపొందారు.అనంతరంజడ్పీటీసీ అనంతరాజు నివాసం లో ఏర్పాటు చేసిన విందు భోజనంలో అందరు పాల్గొని భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో రొళ్ల మండలం వైసిపి కన్వీనర్ నరసింహ రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ నాగేంద్ర,మండలంలోని ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు నాయకులు నగేష్ గౌడ, అడ్వకేట్ రంగనాథ్,ఎంపీపీ భర్త నాగరాజు, ఈరనాయక, మంజునాథ్, రవి, మాలేగౌడ,తదితరులు జగనన్న సైనికులు పాల్గొన్నారు.



## ఎండి నాగభూషణంలో సన్మానించిన భారత



**అనంతపురం, ఫిబ్రవరి 4 మనంన్యూస్** భారత్ బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ సూపరింటెండెంట్‌గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎండి నాగభూషణంని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భారత్ బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కే ఓబులేసు, అధికార ప్రతినిధి సామ్రాట్ మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే ఎస్ ఆనంద్, జనరల్ సెక్రెటరీసగరపవన్‌కుమార్,ట్రెజరర్‌కాసిం, ఉపాధ్యక్షులు పోలేపల్లి నాగరాజు, బహుజననాయకులుపాల్గొని,నాగభూషణంకిశుభాకాంక్షలు తెలిపారు. జేఎన్టీయూ సూపరింటెండెంట్‌గా తనకర్తవ్యంనిర్వహిస్తూ బహుజనులకు విద్యార్థులకుతోడ్పాటుఅందించాల్సిందిగా భారత్ బహుజన ఫ్రంట్ తరపున కోరారు.

## తిరుమల లడ్డు కల్తీ వైసీపీ అమానుష చర్య...

– జనసేన జిల్లా కార్యదర్శి సిద్దు

**అనంతపురం, ఫిబ్రవరి 4 మనంన్యూస్** : కోట్లాది భక్తులు మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదాన్ని కల్తీ వైసిపి చేసిన అమానుష చర్యని జనసేన జిల్లా కార్యదర్శి సిద్దు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిపాటు అన్ని అంశాలను నిశితంగా విచారించిన సిట్ అసలు పాలు పెరుగు వెన్న లేకుండా ఎలా నెయ్యి సరఫరా చేశారని, నివ్వరపోయి ఒదన్నారు. ఇంత పెద్ద మహా పాపం చేసిన జగన్ బ్యాచ్ తిరిగి ఎదురు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వైసిపి నాయకులు అవాకులు చవాకులు పేలితే జన సైనికులు తిప్పి కొడతారని సిద్దు హెచ్చరించారు.



# గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి.. నిర్లక్ష్యం ఉండరాదు

### గిరిజన గురుకుల పాఠశాలను వెంటనే పూర్తి చేయాలి – ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప




**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 04 మనం న్యూస్ :** గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో డివిజనల్ స్థాయి అధికారులతో ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్, మున్సిపాలిటీ పరిధిలో కాంప్లెక్స్ లలో ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక,సెరికల్చర్,ఆర్.అండ్.బి, పంచాయతీ శాఖలు, ఇతరత్రా అధికారులు గ్రామీణ గిరిజన ప్రాంతాలలో త్రాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం సదుపాయాలను కల్పించాలని కోరుతూ సంబంధిత అధికారులకు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఐసిడిఎస్ లో అంగన్వాడీ పోస్టులలో ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని, సకాలంలో పరిహారం మంజూరు చేయాలన్నారు. గిరిజనులకు అటవీ హక్కు చట్టం ద్వారా పట్టాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్ర మంలో ఆర్డీవో వసంత బాబు, డిఎల్డిఓ నాగేశ్వర రావు, డిఎస్పి రవిబాబు, సంబంధిత అధికారులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్, ఎస్టి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ చౌదరి, బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.అంతకు మునుపు కళ్యాణ దుర్గంమండలం ముద్దినాయనపల్లిలో గిరిజనులతో ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో, డిఎస్పి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ ముద్దినాయనపల్లి గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించాలన్నారు. అదేవిధంగా గిరిజన ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు. సమస్యలను సంబంధిత అధికారులు గిరిజన గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడికక్కడ పరిష్కరించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వేసవికాలం ప్రారంభమవుతున్నసందర్భంగాగిరిజన తండాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. గిరిజన గ్రామాల్లో రోడ్డు రవాణా పాఠశాల వైద్యశాలలు, త్రాగునీరు, సాగునీరు లేనటువంటి గ్రామాలను గుర్తించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆగిపోయిన భవనాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామన్నారు.అక్కడఉన్నగిరిజనులతో సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడ అధికారులను ఆదేశిస్తూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయిందన్నారు. ఆ తర్వాత దారిద్ర రేఖకు దిగువనున్న తండాలకురోడ్లుమంజూరుచేశారన్నారు. గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యమని ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప తెలిపారు. అనంతరం ఎస్టీ కమిషన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మత్తు.. వదలరా !




■ మాదకద్రవ్యాలు వద్దు – బంగారు భవితవ్యమే ముద్దు ■ జేవీవీ సదస్సులో వక్తల పిలుపు

**అనంతపురం, ఫిబ్రవరి 4, మనంన్యూస్:** మద్యం, మాదకద్రవ్యాల మత్తు పదార్థాలు జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఒకటవ రోడ్డు నందుగల పొట్టి శ్రీరాములు హైస్కూల్లో "డ్రగ్స్ వద్దు– భవిష్యత్తే ముద్దు" భారతావనికి యువతే ఆధారం అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఆ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ జి. రాజేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు ఏమీ తెలియని చిన్న వయస్సులో మాదక ద్రవ్యాలను అలవాటు చేసుకుని ముక్కుపచ్చలారని బాల్యాన్ని కోల్పోతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాటికి అలవాటు పడి బాల నేరస్తులగా కారాగారంలో ఉన్న పరిస్థితుల గురించి పాఠశాల విద్యార్థులకు వివరించారు. సమాజంలో ఎదిగేందుకు చదువు చాలా ముఖ్యమైనదని, చదువు మీద మాత్రమే ధ్యాస పెట్టాలని ఆయన కోరారు, డ్రగ్స్ వంటి వాటి మోజులో పడకూడదని వీటిని వాడిన, అమ్మిన కఠిన శిక్షలు ఉంటాయని ఆయన విద్యార్థులకు ఈ సందర్భంగా చెప్పారు . మాదక ద్రవ్యాలు డ్రగ్స్, క్యాన్సర్ వీటన్నిటికీ గల సంబంధాలను, వాటి వల్ల జరిగే పరిణామాలు , పిల్లలు, కుటుంబాలు, సమాజం, పాఠశాలలు, ఎలా నిర్వీర్యం అవుతాయో అనే విషయాలను జిల్లా మానసిక వైద్య నిపుణులు కె.విశ్వనాథ్ రెడ్డి పిల్లలకు వివరించారు. అలాగే పిల్లల్లో జరిగే మార్పులు వాటి వలన జరిగే నష్టాలు గురించి పిల్లలకు తెలిపారు. పిల్లలకు మానసిక సమస్యలు, మత్తు, మాదకద్రవ్యాల వలన ఇబ్బంది పడుతుంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించి కౌన్సిలింగ్ తీసుకుని తమ భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన నాయకులు గాంగే నాయక్, తిరుపాల్, రామిరెడ్డి,ప్రసాద్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

### అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం ఫిబ్రవరి 04 మనం న్యూస్ ప్రతినిధి :** పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. నగరంలోని 6, 8వ క్లస్టర్ ఇన్చార్జ్ లు, కో -క్లస్టర్, యూనిట్, కో -యూనిట్, డివిజన్ ఇన్ ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్ లతో నగరంలోని నూతన టిడిపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమావేశం నిర్వహించారు.డివిజన్ ల వారిగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని కార్యకర్తలు పనిచేయాలన్నారు. నగరంలో 50 డివిజన్లు, 4 పంచాయతీలు గెలవడమే మన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పార్టీలో చిన్న చిన్న విభేదాలుంటే వాటిని పక్కన పెట్టి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు సమైక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో బలంగా పని చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.కార్యకర్తలకు ఏ సమస్య ఉన్నా.. వెంటనే తన దృష్టికి తీసుకు రావాలన్నారు.మనది క్రమశిక్షణ కలిగిన పార్టీయన్నది ఎవరూ మర్చిపోవద్దన్నారు.



## వైభవంగా జరిగిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం





**ధర్మవరం ఫిబ్రవరి 04 మనంన్యూస్ :** పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానంలో బుధవారం సాయంత్రంశ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.తదుపరి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమాలు దేవాలయం ప్రధాన అర్చకులు, గురుస్వామి బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో శివ దీక్ష మాల ధారణ భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కైప ద్వారక నాథ శర్మ మాట్లాడుతూ జరుగబోవు మహా శివరాత్రి మహోత్సవాలను దృష్టిలో ఉంచుకొనితమదేవాలయంలోశ్రీ పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు.గురువారంసాయంత్రంపుర వీధులగుండా గ్రామోత్సవం నిర్వహించ బడునన్నారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న ఉభయ దాతలను నిర్వాహకులుసత్కరించారు.కార్యక్రమంలోపెద్దఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని నివారించిన జనసేన నాయకులు

– రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



**అనంతపురం, ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** కొత్త చెరువు మండలం బండ్లపల్లి పంచాయతీ ఎర్రబెల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా బోరు పని చేయక నీరు రాక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు పంచాయతీ రాజ్ అధికారులు, రూరల్ వాటర్ సప్లయ్ అధికారులకు చెప్పడంతో అధికారు లు స్పందించి వెంటనే బోరు వేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జి పత్తి చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ నారాయణస్వామి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్ హనుమంత్ నాయక్ వెంకటేష్ నాయక్ ఐటీ వింగ్ ఇంచార్జి విష్ణువర్ధన్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జనసేన నాయకులు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత బదిలీ

**ధర్మవరం ఫిబ్రవరి 04 మనంన్యూస్ :** బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత ధర్మవరం ఆర్డీవో కార్యాలయ డి.ఏ. ఓగా బదిలీ అయ్యారు. ఆ స్థానంలో విధులునిర్వర్తిస్తున్నకతిజూన్కుబ్రాను బత్తలపల్లి తాసిల్దారుగా నియమించారు. అదేవిధంగా ముదిగుబ్బలో ఇంచార్జ్ తాసిల్దారుగా పనిచేస్తున్న నారాయణ స్వామిని అదే మండలంలో డీటీగా నియమించారు.రెగ్యులర్ తాసిల్దారుగా మహేశ్వర్ రెడ్డిని నియమించారు. అదేవిధంగా తాడిమర్రిలో డీటీగా ఉన్న భాస్కర్ రెడ్డిని అదే మండలంలో ఎఫ్ఎసి తాసిల్దారుగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ అయిన వారు మరో రెండు రోజుల్లో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## కొత్తచెరువు శ్రీ చైతన్యలో డాక్టర్ బిఎస్.రావు జోనల్ స్పోర్ట్స్ మీట్

హాజరైన ఎస్పీ సతీష్ కుమార్, ఆర్డీవో సువర్ణ, విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి



**అనంతపురం, ఫిబ్రవరి 4 మనంన్యూస్ :** కొత్తచెరువులోని చైతన్య పాఠశాల మైదానంలో బుధవారం శ్రీచైతన్య పాఠశాలల అధినేత డాక్టర్ బిఎస్ రావు జ్ఞాపకార్థం నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎస్పీ సతీష్ కుమార్, ఆర్డిఓ సువర్ణ, శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల్లోచురుగ్గారాణించినట్లయితేశారీరక, మానసిక ఎదుగుదలతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పట్టుదల అలవడుతా యన్నారు. అదేవిధంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రత్యేకమైన గోల్స్ ఉండాలని, మత్తు పదార్థాల జోలికి పోకుండా, బంగారు భవి ష్యత్తును, వారి తల్లిదండ్రులకలలనుసాకారంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం డాక్టర్ బిఎస్ రావు జ్ఞాపకార్థంస్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా విశేషంగా రాణిస్తున్నారని,






సత్యసాయి జిల్లాలోని శ్రీ చైతన్య బ్రాంచ్ల నుండి దాదాపు వెయ్యి మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్నారని, ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు, జిల్లా స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొంటా రని తెలిపారు. అదేవిధంగా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఎంతో మంది నేడు జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిపోటీలకుఎంపిక అవుతుండడం గర్వించదగ్గ విషయమన్నారు.అనంతరంగెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ట్రోఫీలను సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రిన్సిపాల్లు, కోఆర్డినేటర్లు, పాఠశాల డీన్లు, ఏవోలు, పీఈటీలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మరువపల్లి ఛత్రం గ్రామాల్లో మొక్కజొన్న పంటపై శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పరిశీలన

– ఏఓ వడ్డే తిమ్మప్ప



**మడకశిర, ఫిబ్రవరి 04,మనంన్యూస్:** మడకశిర మండలంలోని మరువపల్లి, ఛత్రం గ్రామాలలో మొక్కజొన్న పంటపై బుధవారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామ సుబ్బయ్య క్షేత్రస్థాయిలో సందర్శన నిర్వహించినట్లు మడకశిర మండల వ్యవసాయ శాఖ అధికారి వడ్డే తిమ్మప్ప తెలిపారు. రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో జీవ ఎరువుల (బయోఫర్టిలైజర్స్) ప్రాధాన్యతతో పాటు సమతుల్య ఎరువుల వినియోగం (బాలన్స్ యూస్ అఫ్ ఫర్టిలైజర్స్) అవసరంపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు.తదుపరి మొక్కజొన్న పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు పంటలో లేట్ విల్ట్ చార్కోల్ రాట్ (చారకోల్ రోట్), టర్సికమ్ బ్లైట్ (తురసికమ్ బ్లైట్) మరియు కాండపు పురుగు (స్టెమ్ బోరర్) లక్షణాలను గుర్తించారు. ముఖ్యంగా నిరంతరంగా పత్తి పంటను సాగు చేసి, దాని తరువాత మొక్కజొన్న పంటను సాగు చేయడం వల్ల లేట్ విల్ట్ వ్యాధి తీవ్రత పెరుగుతుదన్నారు. టర్సికమ్ బ్లైట్ నియంత్రణకు సాఫ్ (సాఫ్) మందును లీటరు నీటికి 1 గ్రాము మోతాదులో పిచికారీ చేయాలని సూచించారు. అలాగే పంట ఆరోగ్యం, నేల సారాన్ని కాపాడేందుకు నూనె గింజలు మరియు పప్పుధాన్యాలతో పంటల మార్పిడి (క్రాప్ రొటేషన్) పాటించాలని సూచించారు.అదేవిధంగా రైతులు నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాష్ ఎరువులను సమతుల్యంగా వినియోగించడంతో పాటు, సూక్ష్మ పోషక లోపాలు నివారించేందుకు జింక్ సల్ఫేట్ (జన్సో) ను ఎకరాకు 10 కిలోల మోతాదులో మూడు సంవత్సరాలకు ఒకసారి నేలలో వేయాలని శాస్త్రవేత్తలు సూచించారు.డ్రిప్ విధానంలో సాగు చేస్తున్న రైతులు లిక్విడ్ ట్రైకోడెర్మా విరిడే (ట్రైవుడెర్మా విరిడే) ను నీటిలో కలిపి వినియోగించుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో నేల శుద్ధి కోసం ట్రైకోడెర్మా విరిడే + పశువుల ఎరువు (ఫైమ్) + వేపపిండి (నీమ్ కేక్) ను కలిపి పొలంలో వేయడం ద్వారా నేలలోని శిలీంధ్ర వ్యాధులు తగ్గి, పంట దిగుబడులు మెరుగుపడతాయనివారు వివరిం చారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి సేద్య విభాగ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## రొళ్ల నూతన ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సుమా

– అభినందించింది శుభాకాంక్షలు తెలియజేసిన జడ్పీటీసీ అనంతరాజు

**రొళ్ల, ఫిబ్రవరి 04,మనంన్యూస్:** రొళ్ల మండలం నూతన ఎంపీపీగా మండలంలోని హులికుంట ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి సుమాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన రొళ్ల మండల ప్రజా పరిషత్ సమావేశ భవనం నందు బుధవారం నూతన ఎంపీపీ ప్రక్రియను అధికారులు నిర్వహించారు. మండలంలోని 11మంది ఎంపీటీసీ లు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలుగా గెలుపొందినవారే. అప్పట్లో ఎంపీపీ పీఠం కట్టబెట్టడంలో ముగ్గురిని ఎంపీపీ బాధ్యతలను కట్టబెట్టే విదంగా అప్పట్లో స్థానిక జడ్పీటీసీ బి. అనంతరాజు ఆధ్వర్యంలో మండల వైసిపి నాయకులు ఓ తీర్మానం చేసుకున్న విషయం తెల్సిందే. దీనిలో భాగంగానే హులికుంట ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి సుమను కొత్త ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హులికుంట ఎంపీటీసీ సుమను ఎంపీపీగా, ఉపాధ్యక్షులుగా గుడ్డుగురికి ఎంపీటీసీ లింగరాజు, రొళ్ల1వఎంపీటీసీ సౌమ్య లను కూడ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కొత్తగా ఎంపీపీ, వైస్ ఎంపీపీ లుగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమకు ఈ సదా అవకాశం కల్పించిన మాజీ సిఎం, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషాచరణ్, మడకశిర పార్టీ సమన్వయకర్త ఈరలకప్ప, డైనమిక్ లీడర్ రొళ్ల జడ్పిటిసి బి. అనంతరాజు తదితరులు మండలంలోని జగనన్న సైనికులకు వారు పేరుపేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. మాకు ఉన్న కాల



పరిమితిలో శక్తివంచన లేకుండా అభివృద్ధికి అహర్నిశలు కల్పిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై.నాగేశ్వర శాస్త్రి, మండలంలోనిఎంపీటీసీసభ్యులు,వైసిపి నాయ కులు, జగనన్న సైనికులు తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటి సంఘాల సమావేశానికి కదిలిన అధ్యక్షులు

### – మరావతిలో యన్,సి,బాబుతో సమావేశం

**కుందుర్పి, ఫిబ్రవరి 4,మనం న్యూస్ :** అమరావతిలో రేపు ఏపి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సాగునీటి సంఘాల సమావేశానికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాలు అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు కళ్యాణదుర్గం నుంచి రెండు బస్సులలో బుధవారం బయలుదేరారు. తొలత అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు ముఖ్యమంత్రి నారా, చంద్రబాబు నాయుడు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని, నాయకత్వం వర్ధిల్లాలి, జై తెలుగుదేశం, అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అమరావతిలో గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సాగునీటి సంఘం అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. ఈక్రమంలోనే ఈ సమావేశంలో ఆ సంఘాలు అధ్యక్షులుకు దశ దిశ దశ దిశ నిర్దేశం చేస్తారు. ఈ సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశంకు మన కళ్యాణ దుర్గం టిడిపి కూటమి శాసనసభ్యులు, అమిలినేని, అమిలినేని, సురేంద్రబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఐదు మండలాలు అన్ని సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు అందరు బయలుదేరడం జరిగింది. ఈ సమావేశానికి వెళ్ళడానికి అందరికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన మన ప్రభుత్వానికి మరియు ముఖ్యంగా మన కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే వారిరికి సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు అందరు ప్రత్యేకంగాలి కృతజ్ఞతలు తెలియజేసారు.



## పూలకుంటలో నూతన సిసి రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 04.** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలతో పంచాయతీరాజ్ నిధుల నుండి విడుదలైన 20 లక్షల రూపాయలతో పూలకుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు,ఈ సందర్భంగా టిడిపి నాయకులు గ్రామస్తుల సమక్షంలో గ్రామ సర్పంచ్ మంజునాథ్ సిమెంట్ రోడ్, డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, పంచాయతీ రాజ్ నిధుల నుండి విడుదలైన 20 లక్షల రూపాయలతో మాజీ సర్పంచ్ స్వర్గీయ ఆదిరెడ్డి ఇంటి నుండి శివాలయం వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ మంజునాథ్ తెలిపారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలతో గ్రామ పంచాయతీలో కనీస మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు సహకరించడం జరుగుతుందని తెలిపారు, పుష్కలంగా తాగునీరు సౌకర్యం,డ్రైనేజీలు వీధులు శుభ్రపరచడం పనులు ఎప్పటికప్పుడు చేపట్టడం తో పాటుఅవసరమైన ప్రాంతాలలో నూతనంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ల నిర్మించడం జరుగుతుందన్నారు, ఇదేవిధంగా అర్హులందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ మంజునాథ్ తెలిపారు,ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామకృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నాశిరకం పనులు...నాణ్యత లో లోపాలు

- నాబార్డు నిధుల్లో నిలువు దోపిడీ
- ఇష్టా రాజ్యంగా రోడ్డు నిర్మాణ పనుల్లో మమ
-పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు మామూలు మత్తులో
-ప్రజా ధనం దుర్వినియోగం
-ఇలాంటి నాణ్యతలేని రోడ్లు అవసరమా!?
-కూటమి ప్రభుత్వం లో రెచ్చిపోతున్న కాంట్రాక్టర్లు
-?మూనాళ్ల ముచ్చటేనా అంటున్న ప్రయాణికులు
-ఆది లోనే ధ్వంసం...ప్రయాణికులకు తలనొప్పి గా మారిన ఆ రోడ్డు
-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు,పాదాచారులు
-స్థాయి అధికారులు స్పందించాలి నాణ్యత లోపాలను గుర్తించాలి
-అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లోకేష్ డిమాండ్





**డి. హీరేహాల్ ఫిబ్రవరి 4 మనం న్యూస్:** మండల పరిధిలోని మలపనగుడి రోడ్డు నిర్మాణం లో నాసిరకం, ఆదిలోనే లోపాలు కనిపించిన,ఆ రోడ్డు నందు ప్యాచులు వేసిన చోట కూడా నాణ్యత లోపించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బంది గా మారిన, ఆ పనులపై ఇప్పటికే"మనం దినపత్రిక పత్రిక" పలు మార్లు ప్రచురించినప్పటికీ అధికారుల్లో చలనం లేకపోవడం వెనుక అంతర్యమేమిటని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లోకేష్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం నేరుగా రోడ్డు నిర్మాణం చేపట్టిన ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మనం విలేకరితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఎన్నో అభివృద్ధి పనులు చేసాం,రాష్ట్రానికి అనేక పథకాల పేర్లతో అభివృద్దే దిశగా పని చేస్తున్నాం అంటున్న నాయకులు, పాలకులు, ఇపుడు ఎక్కడా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఇంత అద్వానంగా రోడ్డు నిర్మాణాలు చేపట్టడం అవసరమా?, ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్న అభివృద్ధి పనులు ఇవేనా అంటూ నాణ్యతను విమర్శించారు. అనవసరం గా ప్రజలను మోసం చేస్తూ ప్రజా ధనాన్ని పక్క దావా పట్టిస్తు,అభివృద్ధి పనుల్లో మేము చేసిన విధంగా గా ఏ ప్రభుత్వం చెయ్యలేదు అంటూ గొప్పలు చెప్పుకోవడానికేనా ఇలాంటి నాశిరకం పనులు చేస్తూ గుండు మీద ఆముదం నూనె వేసిన విధంగా ఉందన్న చందాగా కనిపించడమేనా అంటూ విమర్శలవర్షం కురిపించారు. పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటంతో ప్రజలు , ప్రయాణికులు , పాదచారుల్లో చేపట్టిన పనుల్లో నాణ్యతపై ప్రశ్నర్థకంగా మారింది. ఆదిలోనే ఇంత అద్వానంగా రోడ్డు నిర్మాణం చేపట్టడం లో కాంట్రాక్టర్ల, అధికారుల నిర్లక్ష్య మా అంటూ ప్రశ్నలా మారింది. కావున ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఉన్నఈ రోడ్డు ను జిల్లా స్థాయి అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో సందర్శించి నాణ్యత లోపాలను గుర్తించి ఇంతటికి పాల్పడిన అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి లోకేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజలను, ప్రయాణికులను కలుపుకుని ప్రభుత్వం, కలెక్టర్ ద్రుష్టి కి వెళ్లే వరకు రోడ్డు పై బైఠాయించి ధర్నా చెప్పడతామని హెచ్చరించారు.



## గతమన్నది నాస్తికాదుఓనేస్తమా... అది భావితరాలకు ఆస్తి

-పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వం ...
-ఘనంగా అపిలేపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**కుందుర్పి, ఫిబ్రవరి,4, మనం న్యూస్ : .** సమాజంలో గతమన్నది నాస్తి కాదు ఓ నేస్తమా ,అది బావి తరాలకు ఆస్తి అని ఆపాఠశాల , ప్రధానోపాధ్యాయులు , బీసీ తిమ్మప్ప లు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వంగ అలనాటి ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల మధ్యన జరిగింది. మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 2014 -2015 విద్యా సంవత్సరంలో 10వ ,తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆ రోజులులో పని చేసిన గురువులను దుశాలువ కప్పి పూలమాలలు వేసి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తలత సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలు వేసి , పూజలు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . అలనాటి గురువులు పూర్వ విద్యార్థులు అందరూ కలసి ఆనందముగా పండుగలా వాతావరణం జరుపుకోవడం ప్రతి ఒక్కరికి మహానందాన్ని ఇచ్చిందని



ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మోహన్, హనుమంతరాయుడు, భద్రి, విద్యార్థులు హరీష్,హరి, గురుప్రసాద్, రాజకుమార్, అశ్విని, భార్గవి, రఫియా భాను, శ్రీకాన్య, సాయికుమార్, శివకుమార్, రాజు, ఆరుణ్,కుమార్ నగేష్, గౌశియాబాను, ప్రవీణ, వందన, దివ్య, అంజినమ్మ, నిర్మల, లత, సునీత, పాల్గొన్నారు. ఈ కార్యక్రంలో ప్రస్తుతం పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు బి సి తిమ్మప్ప, ఉపాధ్యాయులు లక్ష్మన్న, జయశ్రీ, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి దేశ రాజధాని స్థాయి దాక.. -మహంతపురం నుంచి న్యూ ఢిల్లీ దాకా

-బేస్ బాల్ అండర్ 19లో స్కూల్ గేమ్స్ లో.
-69వ జాతీయ స్కూల్ గేమ్స్ ఢిల్లీలో
బేస్ బాలు ప్రతిభ సత్తా చాటిన గురు మూర్తి

**కుందుర్పి, ఫిబ్రవరి 4, మనం న్యూస్ ;** అనంతపురం జిల్లాలో మారుమూల ప్రాంతమైన కుందుర్పి మండలంలోని ఓ కుగ్రామం మహంతపురం గ్రామానికి చెందిన కంబదూరు మండలంలోని నూతుమడుగు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతిని విద్యార్థి గురుమూర్తి చదువుతున్నాడు. ఈక్రమంలోనే పవిత్ర






మూర్తి వారి కొడుకు అయిన గురునాథ్ బేస్ బాల్ అండర్ 19 స్కూల్ గేమ్స్ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొన్నారు. తద్వార ఈ క్రీడలో మంచి ప్రతిభ చూపించి సత్తా చాటాడు.. అనంతపురం జిల్లాలో మారుమూల ప్రాంతమైన మహంతపురం నుంచి భారతదేశం రాజధాని న్యూఢిల్లీలో జరిగే బేస్బాల్ ఆటలో మా అబ్బాయి పాల్గొనడం పట్ల తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తల్లిదండ్రులు ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే మహంతపురం అనే మా గ్రామాన్ని ఒక మండల స్థాయి నుంచి తాలూకా జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి దాటి దేశ రాజధాని స్థాయి ఢిల్లీ వరకు తెలియజేసే విధంగా బేస్బాల్ క్రీడలు చక్కటి ప్రతిభ కనబరిచి అటు ఆపాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మన జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినందుకు గురునాథ్ ను ఆగ్రామ ప్రజలు హర్షించి అభినందించారు. భవిషత్ లో ఆ క్రీడలో మరెన్నో విజయాలు సాధిస్తారుని ఆ గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.